నేడు విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, జూలై 12: రంగంపల్లి, పెద్దపల్లిటౌన్ (గుండమ్మకట్ట) 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పెద్దపల్లి సహాయక డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్) సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి, నిట్టూర్, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్, పెద్దకల్వలలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12. 30 వరకు కరెంట్ ఉండదన్నారు.

ధర్మారం,జూలై12: సబ్‌స్టేషన్లలో మరమ్మతు దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈఈ ఎండీ ఖాసీం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ధర్మారం, మల్లాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో కరెంట్ ఉండదన్నారు.

సుల్తానాబాద్, జూలై 12: సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సుల్తానాబాద్‌లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శంకరయ్య తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ ఉండదని వెల్లడించారు.

కుక్కల బెడదను అరికట్టాలి

కోల్‌సిటీ, జూలై 12: రామగుండంలో వీధి కుక్కల బెడదను అధికారులు కార్పొరేటర్లు బాల రాజ్‌కుమార్, పొన్నం విద్య లక్ష్మణ్, కన్నూరి సతీశ్ కార్పొరేషన్ అధికారులను కోరారు. రామగుండం బల్దియా కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు. రాత్రి పగలు తేడా లేకుండా వీధి కుక్కలు చిన్నారులు, మహిళలపై దాడి చేస్తున్నాయన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

వ్యాధుల నియంత్రణపై దృష్టిపెట్టాలి

- పకడ్బందీగా పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో పర్యటించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై12: సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీజనల్ వ్యాధుల నియంత్రణపై అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ (లోకల్‌బాడీ)తో కలిసి అధికారులతో సమీక్షించారు. వ్యాధుల నియంత్రణకు పంచాయతీలు, మున్సిపాలిటీల్లో చేపట్టిన చర్యల వివరాలను తెలుసుకున్నారు. ధర్మారం మండలం పత్తిపాక, సుల్తానాబాద్ మండలంలోని కొత్తూరులో డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డెంగీ కేసులు గుర్తించిన ఇండ్ల పరిసరాల్లో వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండడం గమనించామన్నారు. రెగ్యులర్‌గా ఫాగింగ్ చేయాలని, వాన నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతి రోజూ నిర్వహించే నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వంట చేసే ప్రాంతాల్లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో కార్యదర్శులు, పట్టణాల్లో వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7 గంటలకు పర్యటించి డ్రై డే నిర్వహించాలన్నారు. కనీసం 50 శాతం ఆ రోజు కవర్ చేయాలని ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొనాలని నిర్దేశించారు. డ్రెయిన్లను రెగ్యులర్‌గా శుభ్రం చేయించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కోరారు. ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కల లెక్క పక్కాగా ఉండాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, డీపీవో ఆశాలత, డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈవో నరేందర్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడి

పెద్దపల్లి టౌన్, జులై 12: ప్రభుత్వం పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'హలో విద్యార్థి చలో కలెక్టరేట్' పేరిట శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లేల ప్రశాంత్ మాట్లాడారు. విద్యార్థులకు 2019 నుంచి 2024 వరకు దాదాపు రూ. 8214,57 వేల కోట్లు ఫీజు బకాయిలు ఉన్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సొంత భవనంలేక పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నా రన్నారు. వెంటనే సొంత భవనం నిర్మించాలని కోరారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగుల శివ, గద్దల సిద్ధార్థ్, రోషన్, రాజు, అరవింద్, హరినాథ్, మణికంఠ, సాయి, అఖిల్, వర్ధన్ పాల్గొన్నారు.

ముగ్గురు అధికారులపై సస్పెషన్ ఎత్తివేత

పెద్దపల్లి, జూలై12: ఇటీవల సస్పెన్షన్ గురైన ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేసిన ఆర్‌అండ్‌బీ రామగుండం అసిస్టెంట్ ఇంజినీర్ జావిద్‌ను గత నెల 26న, జిల్లా అడిట్ అధికారి సురేశ్ బాబు, జిల్లా గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారి రవిశంకర్‌ను గత నెల 27న కలెక్టర్ సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని టీజీవోల విజ్ఞప్తి మేరకు తాత్కాలికంగా సస్పెన్షన్ ఎత్తివేస్తున్నామని, అయితే విచారణ కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా సస్పెన్షన్ ఎత్తివేతపై టీజీవో జిల్లా అధ్యక్షుడు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గృహజ్యోతికి ఎడిట్ అప్షన్

పెద్దపల్లి, జూలై12: ప్రజాపాలన దరఖాస్తులో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి యూఎస్‌సీ నంబర్ సవరణకు ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చిందని విద్యుత్ పెద్దపల్లి డీఈ దాసరి తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రాంతం వారి కోసం మున్సిపల్, గ్రామీణులకు ఎంపీడీవో కార్యాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేశారని వెల్లడించారు.

9మంది ఎస్ఐల బదిలీ

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 12: రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో 9మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ శుక్రవారం మల్టీజోన్ 1 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్టేషన్ ఎస్ఐ కె సతీశ్‌ను ఎన్టీపీసీ ఎస్ఐగా, ఎన్టీపీసీ ఎస్ఐ టీ ఉదయ్‌కిరణ్‌ను వీఆర్ రామగుండానికి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ బీ సమ్మయ్యను రామగుండం పోలీస్టేషన్‌కు, రామగుండం ఎస్ హెచ్‌ఓ బీ ఉషారాణి వీఆర్ రామగుండానికి, వీఆర్ రామగుండం ఎస్ఐ ఎల్ భూమేశ్ గోదావరిఖని వన్‌టౌన్‌కు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ 2 బీ సౌజన్య బెల్లంపల్లి టౌన్‌ఎస్ఐ 2గా, బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐ 2 ఎం ప్రశాంత్ గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ 3గా, కేబీఎం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి పోలీస్టేషన్ ఎస్ఐ కే నరేశ్‌ను వీఆర్ రామగుండంకు, తాండూరు ఎస్ఐ2 ప్రభాష్ చంద్రమిస్ట్రిని వీఆర్ కేబీఎం ఆసిఫాబాద్‌కు బదిలీ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

మేడిపల్లి ఓసీపీలో హైడ్రో-ఎలక్ట్రిక్ విద్యుత్‌పై సమీక్ష

గోదావరిఖని, జూలై 12: మేడిపల్లి ఓసీపీలో సింగరేణి పంప్డ్ స్టోరేజీ హైడ్రో-ఎలక్ట్రిక్ విద్యుత్ ఉత్పత్తిపై శుక్రవారం ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో కార్పొరేట్, వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. టాటా కన్సల్టింగ్‌తో చేపట్టనున్న హైడ్రో-ఎలక్ట్రిక్ విద్యుత్ ఉత్పాదనపై చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) డీ సత్యనారాయణ మాట్లాడుతూ మేడిపల్లి ఓసీపీలో ఉన్న నీటితో పాటు గోదావరి నది నీ టిని మళ్లించి పంప్డ్ స్టోరేజీ హైడ్రో-ఎలక్ట్రిక్ ఉత్పత్తిపై సాధ్యాసాధ్యాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ఇక్కడ కార్పొరేట్ జీఎం(సోలార్) జానకిరాం, టాటా కన్సల్టింగ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ విజయసారథి, ఆర్జీ-1 ఏరియా ఇంజినీర్ వెంకటేశ్వర్ రావు, ఏజీ ఎం ఎక్స్‌ప్లోరేషన్ శివ నారాయణ ఉన్నారు.

చాక్ ఆర్ట్ ఫెస్ట్‌కు త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ

రామగిరి, జూలై 12: మండలానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ జేఎన్టీయూ ఔట్‌సోర్సింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణకు అరుదైన అవకాశం లభించింది. ఏటా అమెరికాలో జరిగే చాక్ ఆర్ట్ ఫెస్టివల్‌లో పాల్గొనాలని ఆహ్వానం అందింది. మెట్రోనేట్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ ఫెస్ట్‌లో భారతదేశం నుంచి కృష్ణకు పాల్గొనే అవకాశం దక్కింది. ఆగస్టు 17, 18 తేదీల్లో జరిగే ఈ ఫెస్టివల్‌లో పాల్గొననున్నాడు.

'కాకతీయ'లో గోరింటాకు మహోత్సవం

మంథని, జూలై 12: స్థానిక కాకతీయ పాఠశాల మంథనిలో శుక్రవారం గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి హాజరై గోరింటాకు విశిష్టతను పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లలకు గోరింటాకు పెట్టి ఆశీర్వదించారు. అనంతరం పెండ్రు రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్ వీకే.రవి, కార్పొరేటర్ అసోసియేషన్ సెక్రటరీ సమ్మయ్యను స్కూల్ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రదీప్‌రెడ్డి, డైరెక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావని ఉన్నారు.

'ధర్మారం'లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- పాఠశాలలు, పీహెచ్‌సీల సందర్శన
- వసతుల కల్పనపై ఆరా

నందిమేడారం స్కూల్ ఆవరణలో మొక్క నాటుతున్న కలెక్టర్ శ్రీహర్ష

ధర్మారం,జూలై12: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం దొంగతుర్తి జడ్పీ, ప్రైమరీ స్కూళ్లను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అక్కడి నుంచి ఖిలావనపర్తి, బొట్లవనపర్తి గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలు సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేపట్టిన పనులను తనిఖీ చేశారు. అనంతరం నందిమేడారం జడ్పీ స్కూల్‌కు వెళ్లారు. విద్యార్థులు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు. లైబ్రరీని సందర్శించి ఇక్కడి వసతులు, అందుబాటులో ఉన్న పుస్తకాల గురించి హెచ్ఎం వసంత,లైబ్రరీయన్ తో మాట్లాడి తెలుసుకున్నారు. నందిమేడారంలో పీహెచ్‌సీలో కలియ తిరిగి డాక్టర్ సుస్మిత తో మాట్లాడారు. అక్కడి నుంచి ధర్మారానికి వెళ్లి మిషన్ భగీరథ ట్యాంకును పరిశీలించి వాటర్ ట్రీట్‌మెంట్‌పై ఆరా తీశారు. కస్తూర్బా స్కూల్‌ను సందర్శించి తరగతి గదుల్లోకి వెళ్లారు. ప్రైమరి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. బాలాజి ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎం పీడీవో తహసీల్దార్ ఆఫీసులను సందర్శించారు. ఆయాచోట్ల కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో గృహజ్యోతికి ఎడిటింగ్ ఆప్షన్ ఇచ్చిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రైతులకు ఎరువుల కోరత రాకుండా చూడాలని ఏవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రమేశ్, ఎంఈవో ఛాయాదేవి, పీఆర్,మిషన్ భగీరథ డీఈలు రాజమౌళి, రోహిత్, ఏఈలు రాజశేఖర్, అజీమొద్దీన్, సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసీమాత తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

పెద్దపల్లి రూరల్: గౌరెడ్డిపేటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో గంగయ్య

పెద్దపల్లి రూరల్, జూలై 12: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొన్నప్పుడే వ్యాధులు దరిచేరవని పెద్దపల్లి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి గంగయ్య అన్నారు. మండలంలోని బొంపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారం, ధర్మాబాద్ గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో వీధులు, ప్రధాన చౌరస్తాల ను పరిశీలించారు. ఈగలు, దోమలు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలన్నారు. వ్యాధుల వ్యాప్తిపై ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. మండల పంచాయతీ అధికారి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తాజా మాజీ సర్పంచ్‌లు కొమ్ము శ్రీనివాస్, ఎద్దు కుమారస్వామి ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

సుల్తానాబాద్, జూలై 12: సీజనల్ వ్యాధులవ్యాప్తిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, కమిషనర్ కట్ల వేణుమాధవ్ సూచించారు. డ్రైడే ఫ్రైడేలో భాగంగా శుక్రవారం పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని చెప్పారు. ఇంట్లోని చెత్తను తడి, పొడిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. వానకాలం కాచి వడబోసిన నీరును తాగాలన్నారు. ఇందులో వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతాకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూలై 12: మండలంలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా వాడ వాడలా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చీమలపేటలో మండ ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారి డాక్టర్ రామస్వామి పారిశుధ్య పనులు పరిశీలించారు. మురుగు నీటి కాల్వలు, గుంతల్లో నీటి నిల్వలు లేకుండా ఎప్పటి కప్పుడూ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్తా, చెదారం విచ్చల విడిగా రోడ్లపై వేయవద్దని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో పద్మజ, ఎంపీవో కిరణ్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి ఉన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

మంథని, జూలై 12: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి అన్నారు. డ్రైడే ఫ్రై డే సందర్భంగా శుక్రవారం స్థానిక పోచమ్మవాడ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్లల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి, కౌన్సిలర్ పద్మా రమేశ్ ఉన్నారు.

అవగాహన పెంచుకోవాలి..

రామగిరి, జూలై 12: ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మంథని ఇన్‌చార్జి డీఎల్‌పీవో వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడేలో భాగంగ రత్నాపూర్‌లో పర్యటించారు. ఇండ్ల పరిసరాల్లోని ప్లాస్టిక్ బాటిల్స్, తాగి పారేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఇందులో ప్రత్యేకాధికారి మోతె సమ్మిరెడ్డి, కార్యదర్శి పెండ్లి రమ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి, మేడ స్వరూప పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

ముత్తారం, జులై 12: సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని డీఆర్డీవో రవీందర్ ప్రజలకు సూచించారు. మండలంలోని కాసర్లగడ్డ పీహెచ్‌సీని శుక్రవారం సందర్శించారు. అనంతరం మండల పరిషత్ ఆఫీసులో ఏఎన్‌ఎంలు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఇక్కడ తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో లలిత, ఎంపీవో బైరి వేణుమాధవ్, పీఆర్ ఏఈ వరలక్ష్మి, వైద్యుడు అమరేందర్ రావు, ఏపీఎం పద్మ ఉన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి..

రామగిరి, జూలై 12: జిల్లాలోని అన్ని గ్రామాలలోసీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. శుక్రవారం మండలంలోని రాజాపూర్, సుందిళ్ల, నాగపల్లి గ్రామాల్లో డ్రైడే-ఫ్రైడే సందర్భంగా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు రాకుండా చూడాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో సమ్మిరెడ్డి, కార్య దర్శులు ఆకాశ్, సంతోష్, వనిత పాల్గొన్నారు.

మంథని: నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న బల్దియా చైర్‌పర్సన్ రమ

గంజాయి వద్దు..ఆరోగ్యం ముద్దు

ప్రతిజ్ఞ చేయిస్తున్న పెద్దపల్లి ఎక్సైజ్ ఎస్ఐ సరిత

పెద్దపల్లి కమాన్, జూలై 12: పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పెద్దపల్లి ఎక్సైజ్ ఎస్ఐ సరిత హాజరై డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత గంజాయికి బానిసలుగా మారి ఉజ్వల భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు. గంజాయి విక్రేతలు, వినియోగిస్తున్నవారి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచామిచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణి గణేశ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేందర్ ఉన్నారు.

తాగునీటి బావిచుట్టూ పిచ్చిమొక్కల తొలగింపు

శ్రీశ్రీనగర్(బీసీ) కాలనీలో పిచ్చి మొక్కల తొలగింపుతో శుభ్రంగా కనిపిస్తున్న తాగునీటి బావి

ఎలిగేడు, జూలై 12: పంచాయతీ సిబ్బంది మండలకేంద్రంలోని శ్రీశ్రీనగర్(బీసీ) కాలనీలోని తాగునీటి బావిచుట్టూ పిచ్చి మొక్కలను తొలగించారు. శుక్రవారం 'నమస్తే'లో 'కలుషితమే మంచినీరా' పేరిట ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి బావిని సందర్శించారు. చెత్తా చెదారాన్ని తొలగింపజేశారు. అయితే గత నెల 25న అధికారులు శుద్ధజలం సరఫరాపై సమావేశం నిర్వహించారు. ఇందులో సమస్యలు పరిష్కరించి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందించాలని నిర్ణయించారు. అయితే 15 రోజులు దాటినా పట్టించుకోలేదు. ఈ పరిస్థితుల్లో 'నమస్తేతెలంగాణ'లో తాగునీటి సమస్యపై కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టడంపై కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ధర్మారం,జూలై12: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ స్వాతి పిలుపునిచ్చారు. శుక్రవారం పత్తిపాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వన మహోత్సవానికి ఆమె హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇండ్ల ఆవరణతోపాటు ఖాళీ స్థలాలు, రోడ్ల కు ఇరువైపులా, వ్యవసాయ పొలం గట్లపై పెద్ద సంఖ్యలో మొక్కలను పెంచాలని కోరారు. ఇందులో ఉన్నత, ప్రైమరీ స్కూళ్ల హెచ్ఎంలు నరేందర్ రావు, నూతి మల్లన్న, అమ్మ ఆదర్శ స్కూల్ కమిటీ చైర్ పర్సన్ ఏలేటి పద్మ ఉన్నారు.

రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

జ్యోతినగర్(రామగుండం), జూలై 12: రామగుండం రైల్వేస్టేషన్‌లో అమృత భారత్ స్కీమ్ కింద చేపడుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే డివిజినల్ రైల్వే మేనేజర్ భరత్‌దేశ్‌కుమార్ జైన్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాగా ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ రామగుండం బ్రాంచి లోకో పైలట్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఏసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టేషన్‌మాస్టర్ మీనా, ఏడీఎన్ గుప్తా, లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్‌కే పాల్, సెక్రటరీ సీహెచ్ రవి, సచిన్, దాసరి కిరణ్, జగన్ తదితరులు ఉన్నారు.

కేక్ కట్ చేసి..స్వీట్లు పంచిపెట్టి


కాల్వశ్రీరాంపూర్: కేక్ కట్ చేస్తున్న నేతలు

పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్/సుల్తానాబాద్ జూలై12: టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లిలో బీఆర్ఎస్ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లిలో బీఆర్ఎస్‌వై నాయకులు కేక్ కట్ చేశారు. సుల్తానాబాద్ పునరావాసకేంద్రంలో అన్న